RNI NO.TELTEL/2023/90455

# మన ప్రజా ప్రతినిధి
దినపత్రిక

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో మన ప్రజా ప్రతినిధి దినపత్రికకు, టీ.వి ఛానల్ కు జిల్లాల వారీగా, స్టాఫ్ రిపోర్టర్ మరియు మండలాలకు రిపోర్టర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను అనుభవం ఆసక్తి ఉన్నవారు
సంప్రదించండి
7382966665
7382566600

ఎడిటర్ : జి.శ్రీనివాస్ సంపుటి : 2 సంచిక : 140 మంగళవారం, మార్చి 18 2025, పేజీలు - 4 వెల : 2/- https://epaper.manaprajaprathinidhi.com PUBLISHED FROM : TELANGANA / ANDHRAPRADESH



ఒకప్పుడు

## ఉద్యోగాల కోసం ధర్నాలు

▪ డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క

**హైదరాబాద్,మార్చి17:** తెలంగాణలో ఒకప్పుడు ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వాలని ధర్నాలు జరిగేవి.. కానీ ఇప్పుడు నోటిఫికేషన్ల మధ్య కొంత గ్యాప్ ఇవ్వడంటూ ధర్నాలు జరిగే రోజులు వచ్చా యని డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలోని యువతకు ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగాలతో పాటు స్వయం ఉపాధి కల్పించడంపై దృష్టి సారించామని ఆయన తెలిపారు. ఇందులో భాగంగానే రాజీవ్ యువ వికాసం స్కీమ్ ప్రారంభించామన్నారు.

### తెలుగు వర్సిటీ పొట్టి శ్రీరాములు పేరుకు బదులుగా
# సురవరం ప్రతాపరెడ్డి పేరు

పొట్టి శ్రీరాములు త్యాగాలను ఎన్నటికీ మరువం
కొందరు ప్రజల్లో అపోహలు కలిగించేలా కుట్రలు
ఇదివరకు పలు సంస్థలకు పేర్లను మార్చిన సందర్భాలున్నాయి అసెంబ్లీలో సీఎం రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్,మార్చి17:** తెలుగు వర్సిటీకి పొట్టి శ్రీరాములు పేరుకు బదులు.. సురవరం ప్రతాపరెడ్డి పేరు పెడుతున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. పొట్టి శ్రీరాములు వర్సిటీ పేరు మార్పు బిల్లును మంత్రి దామోదర రాజనర్సింహ సభలో ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. తెలుగు విశ్వ విద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరును తొలగిస్తూ సురవరం ప్రతాప్ రెడ్డిపేరు పెట్టాలని రాష్ట్ర గత శాసనసభ సమావేశాల్లో సభ దృష్టికి వచ్చిందన్నారు. ఈ మేరకు తెలుగు వర్సిటీకి పొట్టి శ్రీరాములు పేరును తొలగిస్తూ సురవరం ప్రతాపరెడ్డి పేరును పెడుతున్నట్లు చెప్పారు. పేరు మార్చినంత మాత్రాన పొట్టి శ్రీరాములు త్యాగాలను తక్కువగా చూడటం లేదన్నారు. ఆయన ప్రాణత్యాగాలను మనం స్మరించుకోవాలన్నారు. పొట్టి శ్రీరాములు వర్సిటీ పేరు మార్చడం ఎవరికీ వ్యతిరేకం కాదని స్పష్టం చేశారు. పొట్టి శ్రీరాములు వర్సిటీ ఏపీలో కొనసాగుతోందన్నారు. తెలంగాణ వచ్చాక అనేక వర్సిటీలకు పేర్లు మార్చుకున్నామని చెప్పారు. తెలంగాణ కోసం పోరాటం చేసిన గొప్ప వ్యక్తులను స్మరించుకోవడం ఎంతో అవసరమన్నారు. తెలంగాణ వచ్చాక ఆర్టీసీ, పబ్లిక్ సర్వీస్ కమిషన్ పేర్లు మార్చుకున్నామని చెప్పారు. కొన్ని వర్సిటీలకు ప్రొఫెసర్ జయశంకర్, కొండా లక్ష్మణ్ బాపూజీ, పీవీ నరసింహారావు పేర్లు పెట్టుకున్నామని తెలిపారు.

అదే ఒరవడిలో తెలుగు వర్సిటీ పేరును మారుస్తున్నామన్నామని స్పష్టం చేశారు. ప్రభుత్వ నిర్ణయం ఒక వ్యక్తి కోసమో.. ఒక కులం కోసమో కాదన్నారు. సురవరం ప్రతాప్‌రెడ్డి తెలంగాణకు గొప్ప సేవ చేశారని గుర్తు చేశారు. నిజాంకు వ్యతిరేకంగా సురవరం ప్రతాప్‌రెడ్డి పోరాడారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.



తెలంగాణ ప్రతినిధుల లేఖలకు ఆమోదం
వారానికి రెండు రోజులు

## బ్రేక్‌కు టీటీడి అనుమతి

**తిరుమల,మార్చి17:**తెలంగాణ ప్రజాప్రతినిధులకు తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి శుభవార్త వినిపించింది.. వారానికి రెండు సార్లు తెలంగాణ నేతల సిఫార్సు లేఖలు అనుమతించాలని నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేయడం.. టీటీడీ కూడా సిఫార్సు లేఖలకు అనుమతిస్తామని చెప్పినా.. అది కార్యరూపం దాల్చకపోవడంతో.. టీటీ అధికారులపై విమర్శలు పెరిగాయి.. ఈ నేపథ్యంలో.. తెలంగాణ ప్రజాప్రతినిధులకు శుభవార్త చెప్పింది టీటీడీ.. మార్చి 24వ తేదీ నుంచి తెలంగాణ ప్రజా ప్రతినిధులు సిఫార్సు లేఖలు స్వీకరించబోతోంది.

### బిసి రిజర్వేష్ బిల్లు కోసం
# కేంద్రంపై ఒత్తిడి

▪ తానే నాయకత్వం వహిస్తానన్న సిఎం రేవంత్
అసెంబ్లీ బిసి,ఎస్సీ రిజర్వేషన్ బిల్లులు ఆమోదం
ప్రభుత్వానికి మద్దతు
ప్రకటించిన విపక్ష బిఆర్ఎస్

**హైదరాబాద్,మార్చి17:** రిజర్వేషన్ల సాధనాకు తాను నాయకత్వం వహిస్తానని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కలిసి కట్టుగా అందరం ప్రధాని మోదీ వద్దకు వెళ్దామని ఆయన అన్ని పార్టీలకు పిలుపు నిచ్చారు. అసెంబ్లీలో బిసి, ఎస్సీ రిజర్వేషన్లపై చర్చ సందర్భంగా సిఎం మాట్లాడారు. ఆ క్రమంలో ప్రధాని మోదీ అపాయింట్‌మెంట్ ఇప్పించాలని



కేంద్ర మంత్రులు జి.కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లకు ఆయన విజ్ఞప్తి చేశారు. ఆ క్రమంలో తాము రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్ సైతం తీసుకుంటామన్నారు. ఇక బీఆర్ఎస్ అధ్యక్షుడు, తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ సైతం కలిసి రావాలని కోరుతున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. వివాదాలకు తావు లేకుండా బలహీన వర్గాలకు న్యాయం చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. అసెంబ్లీలో ఆమోదానికి బీసీ రిజర్వేషన్ బిల్లు వచ్చింది. ఈ బిల్లు ఆమోదం కోసం చర్చ జరిగింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. 42 శాతానికి బీసీ రిజర్వేషన్లు పెంచాలని నిర్ణయించి.. ఈ బిల్లు పెట్టామని పేర్కొన్నారు. అలాగే రాజకీయంగానూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామన్నారు. బీసీలకు రిజర్వేషన్లపై పార్టీలకతీతంగా ఐక్యంగా ఉన్నారని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.

## అమెరికాలో రోడ్డు ప్రమాదం
ముగ్గురు తెలంగాణ వాసుల మృతి



**న్యూయార్క్,మార్చి17:** అమెరికాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. అమెరికాలోని ఫ్లోరిడాలో సోమవారం జరిగిన ఈ ప్రమాదంలో ముగ్గురు తెలంగాణ వాసులు అక్కడిక్కడే మృతి చెందినట్లు తెలుస్తోంది. మృతులు రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ లోని టేకులపల్లి వాసులుగా తెలుస్తోంది. సోమవారం తెల్లవారుజామున ఈ ఘటన చోటు చేసుకుంది. మృతులు ప్రగతి రెడ్డి ( 35 ) ఆమె కుమారుడు హార్వీన్ ( 6 ), అత్త సునీత ( 56 ) అని సమాచారం. ప్రగతి రెడ్డి భర్త రోహిత్ రెడ్డి .. చిన్న కుమారుడు స్వల్పంగా గాయపడినట్లు సమాచారం ..ఈ సంఘ టనతో టేకులపల్లి గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

### నాలుగు రోజుల్లో పెరగనున్న
# ఎండల తీవ్రత



**హైదరాబాద్,మార్చి17:** రాష్ట్రంలో ఎండల తీవ్రత కొనసాగుతోంది. చాలాప్రాంతాల్లో 40డిగ్రీల పైబడి ఉష్ణోగ్రతలు నమోదవు తున్నాయి. మరో 4 రోజులు పాటు ఎండల తీవ్రత ఇదే రకంగా కొనసాగనుంది. ముఖ్యంగా మంగళవారాల్లో కొమరం భీం, ఆదిలా బాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల జిల్లాల్లో వడగాలులు వీచే అవకాశముందని వాతావరణ శాఖ హెచ్చరించింది. అయితే, 21 నుంచి 24 వరకు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ఓ మాదిరి వర్షాలు కురిసే అవకాశముందని పేర్కొంది. ఇక, హైదరాబాద్‌లో వచ్చే మూడు రోజుల్లో 38-40 డిగ్రీల మేర ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశముందని తెలిపింది. కాగా, ఆసిఫాబాద్ జిల్లాలోని ఆసిఫాబాద్ మండలంలో ఆదివారం రాష్ట్రంలోనే అత్యధికంగా 42.4 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. అదే జిల్లా కెరమరిలో 42.3, బెజ్జూరులో 42.1, రెబ్బెనలో 41.9, కౌటాలలో 41.8, తిర్యాణి, పెంచికలపేటలో 41.6, సిర్పూర్(టి), వాంకిడి మండలాల్లో 41.5 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. సిరిసిల్ల, జగిత్యాల, ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాల్లోనూ 40 డిగ్రీలపైన ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

## ఉద్యోగాల కల్పనతో పాటు స్వయం ఉపాధి
### రాజీవ్ యువవికాసం మంచి పథకం: సీతక్క



**హైదరాబాద్,మార్చి17:**నిరుద్యోగ యువతకు ప్రభుత్వ ఉద్యోగాలు కల్పిస్తూనే మరో వైపు స్వయం ఉపాధి కల్పించాలనేది మా ప్రభుత్వ లక్ష్యమని మంత్రి సీతక్క అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నిరుద్యోగ యువత కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించిన రాజీవ్ యువ వికాసం పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించిన సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. యువ వికాసం పథకం ఉపయోగించుకుని యువత ఉపాధి కల్పించుకోవాలని సూచించారు. ఉద్యోగాలు లభించక గ్రామీణ యువత ఇబ్బందులు ఎదుర్కొంటోందని.. వారికి ఉపాధి కల్పించేందుకు ఈ పథకం తీసుకొచ్చామన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 57 వేల ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించిందని గుర్తు చేశారు. ఇందిరమ్మ పాలనలో యువతకు అండగా ఉంటామని పేర్కొన్నారు మంత్రి సీతక్క. మంత్రి పొన్నం మాట్లాడుతూ.. యువత ఆర్థికంగా నిలదొక్కుకునేందుకే రాజీవ్ యువ వికాస పథకం తీసుకొచ్చామని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ యువతకు కాంగ్రెస్ సర్కార్ అండగా ఉంటు-ందని హామీ ఇచ్చారు. రాజీవ్ యువ వికాసం పథకం ఆన్‌లైన్ అప్లికేషన్ల పక్రియ సోమవారం నుంచి ప్రారంభం అయ్యింది.

# పురుడు పోసుకున్న రాజీవ్ యువవికాసం
## లాంఛనంగా ప్రారంభించిన సిఎం రేవంత్

- నిరుద్యోగులకు రుణాలు
- సబ్సిడీ ద్వారా రుణాలు అందచేత




**హైదరాబాద్,మార్చి17:** రాజీవ్ యువ వికాసం' పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. అసెంబ్లీ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, పలువురు పార్టీ నేతలతో కలిసి ఈ పథకాన్ని సీఎం ప్రారంభించారు. కార్యక్రమంలో సీఎం మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటైన తొలి ఏడాదిలోనే 54 వేలకుపైగా ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశామని అన్నారు. తొలి ఏడాదిలోనే ఇంత భారీ సంఖ్యలో ఉద్యోగాలు ఇచ్చిన రాష్ట్రం మరొకటి లేదన్నారు. రాష్ట్రంలో 50లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, 43 లక్షల కుటుంబాలకు రూ.500కే గ్యాస్ సిలిండర్ ఇస్తున్నామన్నారు. త్వరలోనే స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా ఉన్న 65 లక్షల మంది మహిళలకు 1.20 కోట్ల నాణ్యమైన చీరలు పంపిణీ చేయనున్నట్లు- సీఎం వెల్లడించారు. రాష్ట్రంలోని ఆడబిడ్డల ఆత్మ గౌరవాన్ని నిలబెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. దేశానికి స్వాతంత్య్రం వచ్చిన ఇన్నేళ్లలో ఇప్పటివరకూ కులగణన జరగలేదు. సమాజానికి ఎక్స్ రే వంటి కులగణన దేశమంతా జరగాలని రాహుల్ గాంధీ చెప్పారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ.. అసెంబ్లీలో బిల్లు కూడా ప్రవేశపెట్టాం. ఎస్సీల వర్గీకరణ కోసం 35 ఏళ్లుగా ఉద్యమం సాగుతోంది. దశాబ్దాలుగా నానుతున్న ఎస్సీ వర్గీకరణపై కూడా అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టాం. అబద్ధాల పునాదుల మీద మేము ప్రభుత్వాన్ని నడపలేం. గత ప్రభుత్వం భారీగా అవినీతి, దుబారాకు పాల్పడింది. దుబారా ఖర్చులను తగ్గించుకుంటూ అప్పులు చెల్లిస్తున్నాం. ఒక్క ఇసుక విక్రయంలోనే రోజువారీ ఆదాయం రూ.3 కోట్లు పెరిగిందని వివరించారు. రాష్ట్రంలో జీఎస్టీ వసూళ్లలో 17 శాతం పెరుగుదల నమోదైంది. ధరల పెరుగుదలను నియంత్రించడంలో తెలంగాణ దేశంలోనే నంబర్ వన్‌గా ఉందని సిఎం అన్నారు. నాకు పరిపాలనపై పట్టు రాలేదని కొందరు అంటున్నారు.

# ఎపి సమగ్రాభివృద్ధికి విజన్ డాక్యుమెంట్
## అసెంబ్లీలో విజన్ డాక్యుమెంట్ చర్చపై చంద్రబాబు

▪ 2047 నాటికి 2.4 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ
▪ స్వర్ణాంధ్ర విజన్ 2047 డాక్యుమెంట్‌ను రూపొందించాం



**అమరావతి,మార్చి17:**గత వైసీపీ పాలన కారణంగా ధ్వంసమైన రాష్ట్రాన్ని మళ్లీ ట్రాక్‌లో పెట్టగలిగామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. అయితే రాష్ట్ర భవిష్యత్తు కోసం దూరదృష్టితో ఆలోచించి ప్రణాళికలు రూపొందించుకోవాల్సి ఉందని ఆయన పేర్కొన్నారు. సోమవారం అసెంబ్లీలో విజన్ డాక్యుమెంట్ 2047పై లఘు చర్చ జరిగింది. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. 2047 నాటికి ఆంధ్రప్రదేశ్ 2.4 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా మార్చడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. అలాగే రూ. 308 లక్షల కోట్ల రాష్ట్ర స్థూల ఉత్పత్తి సాధించేలా ప్రణాళికలు తయారు చేశామన్నారు. 1990లలో సమైక్య ఆంధ్రప్రదేశ్ కోసం విజన్ 2020 తీసుకు వచ్చామని గుర్తు చేశారు. తద్వారా నాడు చెప్పిన దానికంటే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు అధిక ప్రయోజనమే కలిగిందని తెలిపారు.అయితే 2047 వికసిత్ భారత్‌ను ప్రధాని నరేంద్ర మోదీ అమలు చేస్తున్నారన్నారు. అందులో భాగంగానే ఆంధ్రప్రదే ఓశ్ని కూడా అభివృద్ధి దిశగా అడుగులు వేసేందుకు స్వర్ణాంధ్ర విజన్ 2047 డాక్యుమెంట్‌ను రూపొందించామని చెప్పారు. అందులో ఎమ్మెల్యేలను సైతం భాగస్వాములుగా చేస్తూ నియోజకవర్గ విజన్ డాక్యుమెంట్‌ను రూపొందించామని వివరించారు .ఇక ప్రతి ఏటా రూ. 15 శాతం వృద్ధి రేటు-తో రూ. 55 లక్షల తలసరి ఆదాయం సాధించేలా విజన్ డాక్యుమెంట్ రూపొందించామని వివరించారు.ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 17.11 శాతం మేర వృద్ధి రేటు- సాధించేలా లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. మొత్తంగా జీఎస్టీపీ రూ. 18,65,704 కోట్ల మేర.. తలసరి ఆదాయం రూ. 3.47 లక్షల లక్ష్యంగా పని చేస్తున్నామని చెప్పారు.

## బిసిలకు అన్ని రంగాల్లో న్యాయం జరగాల్సిందే
### వారికి రాజ్యాంగ పరంగా హక్కులు దక్కాలి

బిసి బిల్లుకు మద్దతు తెలిపిన బిజెపి



**హైదరాబాద్,మార్చి17:** జనాభా లెక్కన రిజర్వేషన్లు ఉండాలని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆలోచన అని బీజేఎల్పీ ఉపనేత పాయల్ శంకర్ అన్నారు. పూలే వారసులం అయిన బీసీలకు చదువులు దక్కడం లేదు.. తాము కరిగిపోతూ సమాజానికి సేవ చేస్తున్నాం.. అవకాశాలు మాత్రం బీసీలకు రావడం లేదు.. గత పాలకులు 7లక్షల కోట్ల అప్పులు చేశారు.. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఆ అప్పు మరింత పెరిగింది.. లక్షల కోట్ల రూపాయల అప్పు బీసీలపై పెట్టారు అని ఆయన ఎద్దేవా చేశారు. 2 కోట్లకు పైగా ఉన్న బీసీలకు ఎంత ఉపాధి దక్కుతుంది, ఎన్ని నిధులు ఇస్తున్నారు అని ప్రశ్నించారు. బీసీలకు ఈ పరిస్థితి ఎందుకు వచ్చింది.. 60 శాతం బీసీలకు స్థానిక సంస్థల ప్రతినిధులు అయితే సరిపోదు.. శాసనసభలో కూడా ప్రాతినిధ్యం కావాలని డిమాండ్ చేశారు. రెండు పార్టీలు ఆడుతున్న నాటకంలో బీసీలు బలి అవుతున్నారని పాయల్ శంకర్ పేర్కొన్నారు. ఇక, మతపరమైన రిజర్వేషన్లు చెల్లవని హైకోర్టు కొట్టివేసిందని శంకర్ తెలిపారు. దీనిపై సుప్రీం కోర్టులో స్టే కొనసాగుతుంది.. టెక్నికల్ గా కూడా ఆలోచన చేయాలని కోరుతున్నాను.

## దిర్శించర్ల జడ్.పి.హెచ్.ఎస్ పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం





**నేరేడుచర్ల (మన ప్రజా ప్రతినిధి దినపత్రిక ):** జడ్.పి.హెచ్.ఎస్ దిర్శించర్ల పాఠశాలలో గెజిటెడ్ హెడ్మాస్టర్ పి సత్యనారాయణ రెడ్డి అధ్యక్షతన వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సందర్భంగా పాఠశాల హెడ్ మాస్టర్ పి సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ రేపు జరగబోవు 10వ తరగతి పరీక్షల్లో 100% ఫలితాలు తో పాటు మండల స్థాయిలో అగ్రస్థానంలో ఉండే విధంగా మీరంతా కష్టపడి మంచి ఫలితాలను తీసుకురావాల్సిందిగా కోరుతూ పిల్లలకు ఆశీస్సులు అందించారు తదనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు ఉపాధ్యాయులతో తన మనోభావాలను పంచుకొని, ఉపాధ్యాయులను విద్యార్థిని విద్యార్థులు ఆనందపరిచారు ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల హెడ్మాస్టర్ మామిళ్ల శ్రీనివాస్ రెడ్డి పాఠశాల ఉపాధ్యాయ బృందం జి శ్రీదేవి వి శ్రీనివాసరావు జె శ్రీనివాస్ సిహెచ్ ప్రభాకర్ రెడ్డి ఏ అశోక్ ఎన్ విజయకుమార్ సైదా బి నూర్జహాన్ పిడి శ్రీనివాస్ నెల్సన్ రాములు ఇందిరా పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు దుస్తుల పంపిణీ




**నేరేడుచర్ల (మన ప్రజా ప్రతినిధి దినపత్రిక ):** లయన్స్ క్లబ్ ఆఫ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో నేరేడుచర్ల మండలం లోని దాచారం ప్రాథమిక పాఠశాలలో నూతన దుస్తుల పంపిణీ కార్యక్రమం చేయనైనది ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు జిలకర రామస్వామి మాట్లాడుతూ నిరుపేద విద్యార్థిని విద్యార్థులకు దాసారం ప్రాథమిక పాఠశాలలో సుప్రియ డ్రెస్సెస్ మిర్యాలగూడ గారి ఆర్థిక సాయం వారి సౌజన్యంతో సుమారు 10000 వేల రూపాయల విలువ గల నూతనదుస్తులను విద్యార్థిని విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగింది వారికి మా లయన్స్ క్లబ్ తరఫున ప్రత్యేక ధన్యవాదములని, లయన్స్ క్లబ్ అనేది సేవా మార్గంతో తో పాటు విద్యా,వైద్య రంగానికి నిరుపేదలకు ప్రాధాన్యత నిస్తుంది విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు చెప్పిన పాఠ్యాంశాలు శ్రద్ధగా విని ఇంగ్లీషు భాషను చక్కగా నేర్చుకోవాలని కోరనైనది ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వీణ రాణి ఉపాధ్యాయులు బుర్రి పుల్లయ్య ఎడవెల్లి సత్యనారాయణ రెడ్డి లయన్స్ క్లబ్ సభ్యులు చిత్రం విశ్వనాథ్ ఉప్పాల లక్ష్మారెడ్డి సరికొప్పుల నాగేశ్వరరావు చిలక రాజు శ్రీనివాస్ గ్రామస్తులు రమ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రముఖ పూజారి బసయ్య పార్థివ దేహానికి నివాళులర్పించిన రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి



**వనపర్తి జిల్లా 17 మన ప్రజా ప్రతినిధి:**అడ్డాకల్ మండలం, రాచాల గ్రామానికి చెందిన, ప్రముఖ పూజారి బీర బసయ్య మరణించిన విషయం తెలుసుకున్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జల్లెల చిన్నారెడ్డి, బీర బసయ్య పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. బసయ్య కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బుచ్చిలింగం, శివయ్య తదితరులు పాల్గొన్నారు.ు


## క్రికెట్ కప్ విజేత అంకిరెడ్డి పల్లి



**మన ప్రజా ప్రతినిధి కొండపాక మండల్:** అంక్షాపూర్ క్రీకెట్ సీజన్ 01 క్రికెట్ కప్ విజేత గా అంకిరెడ్డి పల్లి నిలచింది.ఆదివారం జరిగిన ఫైనల్ మ్యాచ్లో అంక్షాపూర్ జట్టు పై 45 పరుగుల తేడాతో అంకిరెడ్డిపల్లి జట్టు ఘన విజయం సాధించింది. మొదటగా టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న అంకిరెడ్డిపల్లి , అంక్షాపూర్ జట్టు పై నిర్ణీత 10 ఓవర్లు ముగిసే సరికి 104 పరుగులు చేయగా, భారీ స్కోరు లక్ష్య చేదనలో అంక్షపూర్ జట్టు 10 ఓవర్లు ముగిసే సరికి 59 పరుగులకే 4 వికెట్లు కోల్పోయి ఓటమి చెందింది..ఈ మ్యాచ్ లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన మధు 51 పరుగులు ,నవీన్ 39 పరుగులు నాటౌట్,బౌలింగ్ లో ఉత్తమ ప్రదర్శన కనపర్చిన ర్యామ్స్ 2 ఓవర్లు, 2 వికెట్లు, 7 పరుగులు, మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్,మ్యాన్ ఆఫ్ ది సిరీస్ అవార్డులను నిర్వాహకులు అందజేశారు.

# దేశవ్యాప్తంగా కులజనగణన తీర్మానం చేపట్టాలనీ సిపిఐ ఎమ్మెల్యే కూనంనేనికీ వినతిపత్రం

### వినతిపత్రం అందజేసిన ధనుంజయ నాయుడు



**హైదరాబాద్ (మన ప్రజా ప్రతినిధి దినపత్రిక ):**బీసీలకు స్థానిక సంస్థలలో,విద్య ఉద్యోగాలలో 42శాతం రిజర్వేషన్లు ఇవ్వడానికి ఈరోజు తెలంగాణా అసెంబ్లీలో చట్టం చేసి కేంద్రానికి పంపుతామనీ రాష్ట్ర ప్రభుత్వం చెపుతున్న సంధర్భంగా,,దేశ వ్యాప్తంగా చేపట్టబోయే జనగణనతో పాటు కులజనగణన చేపట్టి బీసీలకు వారి జనాభా నిష్పత్తి ప్రకారం చట్టసభల్లో, ప్రభుత్వ, ప్రయివేటు విద్య ఉద్యోగ ఉపాధి రంగాల్లో, బడ్జెట్లో బీసీల వాటా బీసీలకు ఇవ్వాలని కోరుతూ ప్రత్యేక తీర్మానం చేసి కేంద్రానికి పంపాలనే అంశాన్ని లేవనెత్తి, ప్రత్యేక తీర్మానం చేసి కేంద్రానికి పంపే విధంగా అసెంబ్లీలో కృషి చేయాలని కోరుతూ ఎంఎల్ఏ క్వార్టర్స్ లో సిపిఐ ఎంఎల్ ఏ కూనంనేని సాంబశివరావు ను కలిసి బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధానకార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు,సహాయ కార్యదర్శి చింతకింది కుమారస్వామి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని నేటి సాంబశివరావు మాట్లాడుతూరాష్ట్రంలో బీసీ బిల్లు ఆమోదింపజేసి కేంద్రాన్ని ఒప్పించి షెడ్యూల్ 9లో చేర్చే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవ చేయాలని అందుకు రాష్ట్రంలోని అఖిలపక్ష బీసీ సంఘాలను బీసీ ఎమ్మెల్యేలను అఖిలపక్ష పార్టీల నాయకులను ఢిల్లీకి తీసుకువెళ్లి కేంద్రంపై ఒత్తిడితేవాలని, రాష్ట్రానికి చెందిన బీసీ బీజేపీ ఎమ్మెల్యేలు కూడా తమతో కలిసి రావాలని దేశవ్యాప్తంగా జరగాల్సిన జనగణలో కులగణన పట్ల బీజేపీ నాయకులు మౌనబిడాలని ఆయన కోరారు

# సత్తుపల్లి లో సింగరేణి సూపర్ బజార్ ప్రారంభించాలి

### -ఐ.ఎన్.టి.యు.సి బ్రాంచ్ కార్యదర్శి తీగల క్రాంతి కుమార్



**సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ మార్చ్ 17:**కొత్తగూడెం ఏరియా ఐ.ఎన్.టి.యు.సి వైస్ ప్రెసిడెంట్ రజాక్ ఆదేశాల మేరకు సత్తుపల్లి ఐ.ఎన్.టి.యు.సి బ్రాంచ్ కార్యదర్శి తీగల క్రాంతి కుమార్ మరియు ఐ.ఎన్.టి.యు.సి బృందం సత్తుపల్లి పి.వి.ఎన్ కాలనీ సమస్యలను ఉద్యోగులని అడిగి తెలుసుకున్నారు.వారు మాట్లాడుతూ సత్తుపల్లిలో ఉద్యోగుల కుటుంబాలు నివసించుటకు సింగరేణి యాజమాన్యం సుమారు మూడు సంవత్సరాల క్రితం సింగరేణి క్వార్టర్స్ నిర్మించినప్పటికీ సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటివరకు సత్తుపల్లి పి.వి.ఎన్ కాలనీలో సూపర్ బజార్ లేకపోవడం వల్ల కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలియజేశారు. సత్తుపల్లిలో సింగరేణి సంస్థ లో ప్రత్యక్షంగా , పరోక్షంగా సుమారు 4500 మంది కార్మికులు విధులు నిర్వహిస్తున్నారని యాజమాన్యం స్పందించి వెంటనే సత్తుపల్లి సింగరేణి పి.వి.ఎన్ కాలనీలో సూపర్ బజార్ ఏర్పాటు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జి.ఎం చర్చల ప్రతినిధి చెన్నకేశవరావు , రామారావు ( ఫిట్ సెక్రెటరీ , జె.వి.ఆర్ ఓసి ) , బాలాజీ ( ఫిట్ సెక్రటరీ , కిష్టారం ఓసి ) , నాగేశ్వరరావు ( ఫిట్ సెక్రటరీ , జె.వి.ఆర్ సి.హెచ్.పి ) , అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీలు కోటి , ఐవీ రెడ్డి , సురేష్ , నాయకులు రషీద్ , తిరుమల రావు , రమేష్ , సుందర్ , రవిబాబు , మున్వర్ ఖాన్ , మాటేటి రమేష్ , అన్వర్ జానీ , నరేందర్ , పొట్టి కిరణ్ , కొమురయ్య , నాగేందర్ , మోసిన్ , చెరుకు రాజు , సుదర్శన్ , దాసరి శ్రీనివాస్ , శ్రీధర్ , సుధాకర్ , రాజేందర్ , లింగమూర్తి ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న యాదవ సంఘం సోదరులు

### బాధిత కుటుంబానికి 5 వేలు ఆర్థిక సహాయం



**వనపర్తి జిల్లా17 మన ప్రజా ప్రతినిధి పెద్దమందడి:** యాదవ సంఘము ని అభినందించిన గ్రామ పెద్దలు.పెద్దమందడి మండలం, అల్వాల్ గ్రామం లో, గోపాలకృష్ణ యాదవ సంఘం సోదరులు బాధిత కుటుంబానికి రూ,5000 ఆర్థిక సహాయం చేసి మానవత్వం చాటుకున్నారు. ఇటీవలే అల్వాల గ్రామం లో విద్యుత్ సర్క్యూట్ వల్ల, వారం రోజులు క్రితం నిరుపేద కుటుంబమైన నక్క ఆంజలమ్మ గుడిసె కాలి బూడిదైపోయేంది. అలాగే మార్చ్ 11 వ తేదిన మంగళవారం అదే గ్రామం లో వ్యక్తి ఎరుకలి భీమన్న (42)ప్రమాదవశత్తు ఆకస్మిక మృతి చెందాడు. అతనికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. తోటి గ్రామస్థుల కుటుంబాలు రోడ్డున పడకూడదనే ఉద్దేశం తో, వారికి తోచిన సహాయంగా, సోమవారం ఉదయం గ్రామంలోని శ్రీ గోపాల కృష్ణ యాదవ సంఘం సోదరులు మృతుడి కుటుంబానికి, అలాగే గుడిసె కాలిన బాధిత కుటుంబాలను పరామర్శించి, ఇరువురి కుటుంబాలకు రూ, 5000వేలను ఆర్థిక సహాయంగా అంద చేశారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం అధ్యక్షులు గూడెం భీమన్న యాదవ్, సంఘం కార్యదర్శులు పసుల సాయిలు యాదవ్, కొత్తగోళ్ళ శ్రీనివాస్ యాదవ్, కురుమూర్తి యాదవ్, పాలెం కృష్ణయ్య యాదవ్, టంకరి రాములు, ఏర్పూల బాలకృష్ణ, పశుల శ్రీనివాస్ యాదవ్, బొందాల కురుమూర్తి యాదవ్, నక్క కురుమూర్తియాదవ్,ఏర్పులా తిరుపతయ్య యాదవ్, తదితరులు పాల్గొన్నారు గ్రామంలోని నిరుపేద కుటుంబాలకు అండగా ఉన్న యాదవ సంఘ సోదరులను గ్రామ పెద్దలు అభినందించారు.

## వనపర్తి జిల్లా మాజీ గ్రంథాలయ ఛైర్మెన్ ని పరామర్శించిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



**వనపర్తి జిల్లా 17. మన ప్రజా ప్రతినిధి:**వనపర్తి జిల్లా, మాజీ మున్సిపల్ చైర్మన్, మాజీ గ్రంథాలయ ఛైర్మెన్ బోలెమోని లక్ష్మయ్య, ఇటీవల కాలంలో ప్రమాదానికి గురై చికిత్స తీసుకోని, విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, వారి ఇంటికి వెళ్లి లక్ష్మయ్య ని పరామర్శించి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు.విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. ఎస్.నిరంజన్ రెడ్డి వెంట, బి ఆర్ ఎస్ జిల్లా పార్టీ అధ్యక్షులు గట్టు యాదవ్, పట్టణ పార్టీ అధ్యక్షులు పలుస రమేష్ గౌడ్, జిల్లా మీడియా సేల్ కన్వీనర్ నందిమల్ల అశోక్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ బండారుకృష్ణ, డ్యానేయల్ తదితరులు పాలుగోన్నారు.

## క్రైమ్ డీసీపీ గా బాధ్యతలు చేపట్టిన జనార్దన్



**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (సందెల రాజు) మన ప్రజాప్రతినిధి:** వరంగల్ పోలీస్ కమిషనరేట్ క్రైమ్ డీసీపీ గా జనార్ధన్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. 1989 ఎస్ ఐ బ్యాచ్ కు చెందిన జనార్ధన్ వరంగల్, ఖమ్మం, సీఐడీ విభాగా ల్లో వివిధ హెూదాల్లో పని చేశారు. తెలంగాణ నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్‌లో అదనపు ఎస్పీగా పని చేస్తున్న జనార్దన్‌కు డీసీపీగా పదోన్నతి కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు ఆయన వరంగల్ పోలీస్ కమిషనరేట్ క్రైమ్స్ డీ సీ పీ గా నియామకమయ్యారు.

## ఆశా వర్కర్లకు 18 వేలు వేతనం ఇవ్వాలి

### ఎమ్మార్వో ఆఫీస్ పెద్దమందడి ముందు ధర్నా




**వనపర్తి జిల్లా 17మన ప్రజా ప్రతినిధి పెద్దమందడి:**ఆశాలకు ఫిక్స్ వేతనము 18 వేల రూపాయలు కావాలని పెద్దమందడి ఎమ్మార్వో ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఆశాలకు ఇచ్చిన హామీ ప్రకారంగా రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ సమావేశంలో పిక్స్ వేతనము 18000 ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము. గత 15 రోజుల సమ్మె హామీలు కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో పొందు పరిచిన హామీని అమలు చేయాలని కోరుతున్నాం. అదేవిధంగా ఆశాలకు ఈఎస్ఐ పిఎఫ్ సౌకర్యాలు అమలు చేయాలని కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో, గిరిజ, బాలమణి, రాధా, జ్యోతి, కళావతి, కాజమ్మ, పద్మ, ఉమా,బండి సుగుణ, తదితరులు పాలుగోన్నారు.

## నేడు కలెక్టరేట్ లో రక్తదాన శిబిరం




**మ ప్రజాప్రతినిధి//ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (సందెల రాజు):**హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మొదటి అంతస్తు లోని జిల్లా ఖజానా కార్యాలయం ప్రాంగణంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా ఖజానా అధికారి ఆకవరం శ్రీనివాస్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తలసేమియా బాధితుల కోసం నిర్వహిస్తున్న రక్తదాన శిబిరంలో ఔత్సాహికులు, రక్త దాతలు పాల్గొంటున్నారని పేర్కొన్నారు. రక్తదాతలు అధిక సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఉదయం 9:30 గంటలకు జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ముఖ్య అతిథిగా హాజరై రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తారని డీటీవో శ్రీనివాస్ కుమార్ పేర్కొన్నారు.

# వినతి పత్రాలను స్వీకరించిన కమిషనర్ ఎన్.మౌర్య

**ప్రజాప్రతినిధి//తిరుపతి జిల్లా:**తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కు 52 వినతులు వచ్చాయని కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఫోన్ ద్వారా 6 మంది తమ సమస్యలు తెలుపగా, 46 మంది నేరుగా వచ్చి వినతులు సమర్పించారు. డిప్యూటీ మేయర్లు ముద్ర నారాయణ, ఆర్.సి. మునికృష్ణ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రకాశం పార్కును ఉదయం 4.30 గంటలకు తెరవాలని, అన్నారావు కూడలి వద్ద బోర్ మోటార్ మరమ్మత్తులు చేయించాలని, మధురానగర్ లోని తెలుగుగంగ కార్యాలయం వద్ద చెత్త వేస్తున్నారు, నిరోధించాలని, నగరంలోని పలు ప్రాంతాల్లో చికెన్ పకోడా రోడ్డుపైన ఓపెన్ గా కాల్చుతుం డడంతో ఇబ్బందిగా ఉందని, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేలా చర్యలు చేపట్టాలని, రాదేశ్యాం అపార్ట్మెంట్ వద్ద ఏర్పాటు చేసిన వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ సౌండ్ ఎక్కువగా ఉందని, గోవిందయ







నగర్ వద్ద కుక్కల బెడద ఎక్కువగా ఉందని, ప్రకాశం పార్కుల్లో డి.జె. సౌండ్ ఎక్కువగా ఉంది తగ్గించాలని, వాకర్స్ కి గుర్తింపు కార్డులు ఇవ్వాలని, ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ పక్కన కాలువలో పేరుకుపోయిన చెత్త తొలగించాలని, నగరంలో నీటి వ్యాపారం కోరందుకోవడంతో భూగర్భ జలాలు అడుగంటి పోతున్నాయి అరికట్టాలని ప్రజలు కోరారని తెలిపారు. ఆయా విభాగాల అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలని ఆదేశించామని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, డీసీపీ మహాపాత్ర, డి.ఈ.లు, ఏసిపి లు, తదితరులు ఉన్నారు.

# ఏస్సీ వర్గీకరణ ప్రకారం ఉద్యోగాలు భర్తీ చేయాలి

## మంద కృష్ణ మాదిగ పోరాట ఫలితమే ఎస్సీ వర్గీకరణ

**మనప్రజాప్రతినిధి//తుంగతుర్తి:**దేశంలో ముప్పై ఏళ్ల ఏకైక సామాజిక ఉద్యమం కేవలం ఎమ్మార్పీఎస్ మాత్రమే..మ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ.వివరణ :- తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు జాబ్ క్యాలెండర్ ప్రకారం భర్తీ చేస్తున్న ప్రభుత్వ ఉద్యోగాలన్ని ఎస్సీ వర్గీకరణ ప్రకారమే నియామకాలు చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ అన్నారు.శాలి గౌరారం మండల కేంద్రంలో ఎస్సీ వర్గీకరణ కోసం ఎమ్మార్పీఎస్ ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇంచార్జి బోడ సునీల్ మాదిగ ఆద్వర్యంలో గత 5 రోజులుగా జరుగుతున్న నిరాహార దీక్షలకు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అద్యక్షులు గోవిందు నరేష్ మాదిగ సంఘీభావం తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ " ఎస్సీ వర్గీకరణ లేకుండా ఉద్యోగాలు భర్తీ జరిగితే మాదిగలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని అన్నారు.ఎస్సీ రిజర్వుడు కేటగిరిలోని ఉద్యోగాలన్ని ఏక పక్షంగా మాలలకే చెందే అవకాశం ఉందని అన్నారు.ముప్పై ఏళ్ల పోరాటంలో ఉన్న న్యాయాన్ని సుప్రీం కోర్టు గుర్తించి తీర్పు చెప్పిన నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం మాదిగలకు తగిన న్యాయం చేసే విధంగా ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని అమలులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు.విద్యా



ఉద్యోగ రంగాల్లో న్యాయం చేయడం రేవంత్ రెడ్డి నైతిక బాధ్యత అని అన్నారు.దేశంలో ఎక్కడ లేని విధంగా ముప్పై ఏళ్లుగా శాంతియుతంగా నడుస్తున్న పోరాటం ఒక్క ఎమ్మార్పీఎస్ మాత్రమే అని ,ప్రస్తుతం ఈ పోరాటం విజయానికి చేరువైందని అన్నారు మంద కృష్ణ మాదిగ లేకుంటే ఎస్సీ వర్గీకరణ ఉద్యమం లేదని అన్నారు. కనుక ఎస్సీ వర్గీకరణ ఫలితం మంద కృష్ణ మాదిగకే చెందుతుందని అన్నారు.కేవలం మాదిగల కోసమే కాకుండా అన్ని ఎస్సీ కులాలకు న్యాయం జరిగాలనే వర్గీకరణ పోరాటం జరిగిందని అన్నారు.ఎస్సీ వర్గీకరణ అమలులోకి వచ్చేంత వరకు తమ ఉద్యమ ఆగదని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జీ కారుపాటి అంబేద్కర్ బట్ట శ్రీను బట్ట సైదులు మొలుగూరి సోమయ్య అయిలపాక శ్రీను మామిడి రమేష్ గద్దపాటి అరవింద్ పెద్యాల వెంకన్న బట్ట తిరుమలేష్ వేముల సోమయ్య బట్ట సైదులు వేముల శ్రీకాంత్ బొడ్డు ఉపేందర్ మాగి వెంకటేష్ గుండ్లపల్లి వర ప్రసాద్ బట్ట వెంకన్న ఎర్ర మల్లేష్ మాదిగలు తదితరులు పాల్గొన్నారు

# ఉద్యోగ నియమకాలలో ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలి... యంఆర్ పిఎస్

**సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ మార్చ్ 17**స్థానిక సత్తుపల్లిలో ఎమ్మార్వో ఆఫీస్ ముందు ఏర్పాటు చేసినటువంటి ఎంఆర్పిఎస్ నిరసన దీక్షలు నేటికీ 6వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు గోళ్లమూడి శ్రీనివాస రావు మాట్లాడుతూజరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించడమే కాకుండా గ్రూప్ -వన్, గ్రూప్- టూ, గ్రూప్- డి గ్రూప్ వారు ఉద్యోగాల్లో నియామక పత్రాలను కూడా వర్గీకరణ దామాషా ప్రకారమే ఇవ్వాలని, మాదిగల మీద ఉన్న గౌరవాన్ని గుర్తుచేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ విషయాన్ని పరిగణలోకి తీసుకొని నియామక పత్రాలకు సంబంధించి మాదిగలకు అన్యాయం జరగకుండా చూడాలని వారు కోరారు. ఈ నిరసన దీక్షకు సంఘీభావం తెలిపిన ఎంఈఎఫ్ ఉద్యోగులకు కృతజ్ఞతలు తెలియజేశారుఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జి గొల్ల మండల ముత్తారావు, మండల సీనియర్ నాయకులు పరిగడుపు లక్ష్మణ్, తడికమళ్ళ దేవదాసు,మండల ఉపాధ్యక్షులు దువ్వూరి రమేష్, గద్దల దేవన్న, ప్రొద్దుటూరి నాగేశ్వరరావు, మండల ఎంఈఎఫ్ నాయకులు సింగపోగు పుల్లారావు, జొన్నలగడ్డ జగన్నాథరావు, లంక శ్రీనివాస్ రావు, బాలస్వామి



నవ కుమార్, అలాగే సత్తుపల్లి మండల మహిళా నాయకురాలు తగరం మేరీ, తదితరులు పాల్గొన్నారు

# ప్రజావాణి ఫిర్యాదులను త్వరితంగా పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**మనప్రతినిధి//ప్రజాఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (సందెల రాజు):**సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి డిఆర్ఓ విజయలక్ష్మి లతో కలసి జిల్లా వ్యాప్తంగా ప్రజల నుండి పలు సమస్యల పై మొత్తం 94 దరఖాస్తులు రాగా, వాటిని సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేస్తూ ప్రజల సమస్యలను మానవతా దృక్పథంతో పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నేటి ప్రజా వాణిలో రెవెన్యూ శాఖ కు సంబంధించి 20, పోలీసు శాఖ 11, వైద్య ఆరోగ్య శాఖ 7, పౌర సరఫరాల శాఖ 7, కలెక్టరేట్ 6, జిడబ్ల్యూఎంసి -6, విద్య శాఖ - 4 ధరఖాస్తులు, వివిధ శాఖలకు సంబంధించిన పలు సమస్యల పై దరఖాస్తులు స్వీకరించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు పరిష్కరించలేని దరఖాస్తులను ఆయా దరకాస్తు దారునికి స్పష్టంగా తెలియ పరచాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. సీఎం ప్రజావాణి లో స్వీకరించి సంబంధిత శాఖల వారీగా పెండింగ్లో ఉన్న దరఖా స్తులను పరిశీలించి సకాలంలో పరిష్కరించాలని అధికారులను కలెక్టర్ సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మండల ప్రత్యేక అధికారులతో వేసవిలో తాగునీటి ఎద్దడి లేకుండా చేపడుతున్న చర్యలు,విద్యుత్ సరఫరా,రంజాన్ సంద ర్భంగా ఇఫ్తార్ విందుల ఏర్పాటు తదితర అంశాలపై మండలా ల వారీగా కులంకషంగా సమీక్షించి సమర్థవంతంగా నిర్వహిం చుటకు అధికారులకు పలు సలహాలు సూచనలు చేశారు.ఈ



సమావేశంలో జెడ్పి సీఈఓ రామిరెడ్డి,డిఆర్డీఓ కౌసల్య దేవి, ఆర్డీఓలు,జిల్లాఅధికారులు,తహశీల్దార్లు,తదితరులు పాల్గొన్నారు.

# రిలే నిరాహార దీక్షలు



**నేరేడుచర్ల//మనప్రజా ప్రతినిధి:**ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ గౌరవ మందకృష్ణ మాదిగ ఆదేశానుసారం నేరేడుచర్ల మండలంలోని మెయిన్ సెంటర్లో సభా అధ్యక్షత మాట్లాడు తూ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు యడవల్లి అరుణ్ మాదిగ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు సోమవారం ఐదు వ రోజుకు చేరుకున్నాయి వర్గీకరణ ఆమోదం అయ్యేవరకు ప్రభుత్వ ఉద్యోగాలు చేపట్ట వద్దని అప్పటి వరకు దీక్ష కార్యక్రమాలు జరుగుతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సోమవారం గ్రామ శాఖ అధ్యక్షుడు పాల్వాయి ఉదయ్ దాసారం ఎమ్మార్పీఎస్ గ్రామ కార్యదర్శి నకిరే కంటి దానియేలు జానలదిన్నె ఎమ్మార్పీఎస్ కార్యదర్శి తక్కెళ్ళ సందీప్ కల్లూరు వికలాంగుల అధ్యక్షుడు పల్లెపంగా వెంకన్న పత్తేపురం వికలాంగుల అధ్యక్షుడు అవురేండ్ల ప్రదీప్ విజయ్ మధు నవీను దాసు శ్రీరాములు పాల్గొన్నారు.

# సాగునీటి కోసం రోడ్డెక్కిన రైతులు

## చెరుకు శ్రీనివాస్ రెడ్డి హామీతో ఆందోళన విరమణ




**మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట మార్చ్ 17:** తలాపున గోదావరి నీళ్లు వస్తున్నప్పటికీ తమ పంటలకు సాగు నీరు రాకపోవడంతో చేతికి వచ్చిన పంట పొలాలు ఎండిపోతున్నాయని ఆగ్రహించిన రైతులు గజ్వేల్- చేగుంట రహదారిపై ఇందుప్రియాల్ చౌరస్తా లోని రామాయంపేట కెనాల్ వద్ద టెంట్ వేసుకొని రహదారిపై కట్టెలు, ముళ్లపొదలను అడ్డంగా పెట్టి ధర్నా నిర్వహించారు. కిలోమీటర్ల పొడవున వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. దౌల్తాబాద్ మండలం మాచినపల్లి, మెదక్ జిల్లా చేగుంట మండలం కసాన్ పల్లి, పోతాన్ పల్లి, చందాయిపేట, గోసన్ పల్లి, చిన్న శివనూర్, పెద్ద శివనూర్ తదితర గ్రామాలకు చెందిన సుమారు 500 మంది రైతులు మధ్యాహ్నం వరకు రోడ్డుపై బైఠాయించి పంట పొలాలకు నీరందించాలని డిమాండ్ చేశారు. ఈ విషయం తెలుసుకున్న తోగుటసిఐ లతీఫ్, దౌల్తాబాద్ ఎస్సై శ్రీరామ్ ప్రేమ్ దీప్ లు ధర్నా వద్దకు చేరుకొని రైతులను సముదాయించారు. తమ గ్రామాలకు కాలువ ద్వారా నీరు అందించే వరకు బైఠాఇస్తామని తెలుపగా మీ సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేస్తానని రైతులకు సీఐ హామీ ఇచ్చారు.

**రైతుల సమస్యలను పరిష్కరిస్తా**

రామాయంపేట కెనాల్ ద్వారా నీరు అందించి రైతుల సమస్యను పరిష్కరిస్తానని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇన్చార్జ్ మంత్రి కొండా సురేఖ దృష్టికి తీసుకువెళ్లి వచ్చే సంవత్సరం జనవరి కల్లా గ్రామాలకు సాగునీరు అందించే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. శ్రీనివాస్ రెడ్డి హామీ ఇవ్వగా రైతులు ధర్నాను విరమించారు. అనంతరం రైతులతో కలిసి రామాయంపేట కెనాల్ కాలువను పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థితులకు నగదు బహుమతి అందిస్తా సంఘ సేవకులు అయిత పరంజ్యోతి



**మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట 17/03/25:**చేగుంట మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, చేగుంటలోని దీప్తి విద్యాలయాలలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, ప్రముఖ సంఘ సేవకులు అయిత పరంజ్యోతి పదవ తరగతి విద్యార్థులకు పెన్నులు, పరీక్ష ప్యాడ్స్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా మండల నీరజ హాజరయ్యారు ఈ సందర్భంగా ఎంఈఓ నీరజ మాట్లాడుతూ అయిత పరంజ్యోతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చేగుంటకు గతంలో కోతుల బెడదను నివారించడానికి జాలిని, వాలీబాల్ కిట్ ను కూడా అందించడం జరిగిందని, జాతీయ క్రీడలకు బహుమతులు కూడా అందజేయడం జరిగిందని,ఇదే సహకారాన్ని భవిష్యత్తులో కూడా మా పాఠశాల కు, మా మండలంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలకు సహకారం అందించాలని వారు కొరారు, అనంతరం అయిత పరమజ్యోతి మాట్లాడుతూ, పదో తరగతి అనేది విద్యార్థులకు ఒక మైలురాయి వంటిదని, అందరూ బాగా చదివి మంచి మార్కులు సాధించాలని, పదో తరగతి బోర్డు పరీక్షలో 10/10 జీపీఏ సాధించిన విద్యార్థులకు ?5,000 నగదు బహుమతిగా అందించడంతో పాటు, శాలువాతో సన్మానం చేస్తానని వారు తెలిపారు .ఈ కార్యక్రమంలో మచ్చ నర్సింలు, సొసైటీ డైరెక్టర్ రఘురాములు, టైలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్, జిల్లా మహిళా కాంగ్రెస్ నాయకురాలు కుర్మ లక్ష్మి, కట్ట జనార్దన్ గౌడ్,హమాలీ సంగం సభ్యులు, ఉపాధ్యాయులు రఘుపతి,రాజేశ్వర్,సుధాకర్ రెడ్డి, చల లక్ష్మణ్ వెంకటేష్ మనోహర్రావు సురేందర్, శారద, రాధా, రమా, రమాదేవి, రేఖ తదితరులు పాల్గొన్నారు.

## ఆపద మిత్రులకు శిక్షణ అందజేయాలి

**బిజిల్లా జాయింట్ కలెక్టర్ సంధ్యారాణి**




**మనప్రజాప్రతినిధి//ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (సందెల రాజు):**హన్మకొండ హసన్ పర్తి లోని టిటిడిసి శిక్షణ కేంద్రంలో వరంగల్ జిల్లాకు సంబంధించిన ఆపద మిత్ర పథకం ద్వారా ఎంపికైన 120 మంది వాలంటీర్లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వివిధ విపత్తులకు సంబంధించి అవగాహన మరియు విపత్తులు సంభవించి నప్పుడు ఆపదలో ఉన్న వారిని ఏ విధంగా రక్షించాలో శిక్షణ కార్యక్రమం ద్వారా నేర్చుకోవాలన్నారు.ప్రకృతి వైపరీత్యాల తో పాటు, మానవ తప్పిదాల కారణంగా జరిగే ప్రమాదాలను ఎదుర్కొనే విధానంపైనా శిక్షణ ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి విజయలక్ష్మి జిల్లా అగ్నిమాపక నియంత్రణ అధికారి సతీష్ జిల్లా ప్రణాళిక అధికారి గోవింద రాజన్, కలెక్టరేట్ అగ్నిమాపక కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితా పై అభ్యంతరాల స్వీకరణ




**మనప్రజాప్రతినిధి//ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (సందెల రాజు):**వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఓటర్ల జాబితా ఫారం 6, 7, 8 ల సవరణ పై వివిధ రాజకీయ పార్టీల ప్రతి నిధులతో సమావేశాన్ని హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్ నిర్వహించారు.సోమవారం హనుమకొండ లోని ఆర్డీవో కార్యాలయంలో ఓటర్ల జాబితా సవరణ పై గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతి నిధులతో ఈ సమావేశాన్ని నిర్వహించారు. ఓటర్ల జాబితాలో నూతన,ఓటర్ల మార్పుచేర్పులు, ఒక నియోజక వర్గం నుంచి మరొక నియోజకవర్గ మార్పులు చేర్పులు,చిరునామా మార్పిడి దరఖాస్తు చేసుకునే విధంగా బిఎల్వోల వద్ద నమోదు చేసుకునేందుకు రాజకీయ పార్టీల ప్రతి నిధులు సహకరించాలని ఆర్డీవో కోరారు. బూత్ లెవెల్ ఏజెంట్ల జాబితాను ఇవ్వాలని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతి నిధులతో పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఓటర్ల జాబితా సవరణకు సంబంధించి రాజకీయ పార్టీల ప్రతినిధులు అభ్యంతరాలు తెలియ జేయడంతో పాటు సూచనలు చేశారు.ఈ సమావేశంలో ఎన్నికల విభాగం నాయబ్ తహసిల్దార్ సిరంగి వితలేశ్వర్, వివిధ రాజకీయ పార్టీల ప్రతి నిధులు ఎండి నేహాల్, రావు అమరేందర్ రెడ్డి, ప్రవీణ్ కుమార్, శ్యామ్ సుందర్, సయ్యద్ ఫైజుల్లా, తదితరులు పాల్గొన్నారు.

## కొన్ని సమస్యలతో బాధపడేవారు నాన్ వెజ్‌కి ఎంత దూరంగా ఉంటే అంత మంచిది, ఎవరు తినకూడదో తెలుసా?



నాన్ వెజ్ ప్రియులకు ముక్క లేనిదే ముద్ద దిగదు. అది చికెన్ లేదా మటన్ లేదా చేప అయినా సరే ఓ పట్టు పట్టాల్సిందే. చికెన్ ఫ్రై, మటన్ పులుసు, చేపల పులుసు ఐటమ్ ఏదైనా సరే నాన్ వెజ్ ప్రియులు ఓ పట్టు పడతారు. చికెన్, మటన్, చేపల్లో ప్రోటీన్ ఎక్కువగా ఉంటుంది. ఇది ఆరోగ్యానికి మంచిది. అయితే, నాన్ వెజ్ అందరికీ సరిపోదు. చాలా మంది నాన్-వెజ్ తిన్న తర్వాత ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నట్టు చెబుతారు. ఎలాంటి వ్యక్తులు నాన్ వెజ్ తినకూడదో ఇక్కడ తెలుసుకుందాం.గర్భిణీ స్త్రీలు నాన్-వెజ్ తినకూడదు. ఎందుకంటే అందులో కడుపులో ఉన్న బిడ్డకు హాని కలిగించే బ్యాక్టీరియా, వైరస్‌లు ఉండవచ్చు. నాన్-వెజ్‌లో అధిక మొత్తంలో కొవ్వు, కొలెస్ట్రాల్ ఉంటాయి. ఇది గర్భిణీ స్త్రీలకు హానికరం. అంతేకాకుండా నాన్ వెజ్ తినడం వల్ల వేడి చేసే ప్రమాదముంటుంది. అందుకే గర్భిణీ స్త్రీలు ఎక్కువ మొత్తంలో నాన్ వెజ్ తినకూడదు.గుండె జబ్బు ఉన్న రోగులు మాంసాహారం తినకుండా ఉండాలి. ఎందుకంటే ఇందులో అధిక మొత్తంలో కొవ్వు, కొలెస్ట్రాల్ ఉంటాయి. ఇవి గుండెకు హాని కలిగిస్తాయి. శరీరంలో చెడు కొలెస్ట్రాల్ పెరిగితే గుండె పోటు వచ్చే ప్రమాదం పెరుగుతుంది. అంతేకాకుండా నాన్-వెజ్‌లో అధిక మొత్తంలో సోడియం ఉంటుంది. ఇది రక్తపోటును పెంచుతుంది. వైద్యులు కూడా గుండె రోగులు ఎక్కువ మాంసాహారాన్ని తినవద్దని చెబుతారు. ఎందుకంటే ఇది వారి రక్తానికి మేలు చేయదు.ఈ రోజుల్లో చాలా మంది గ్యాస్, ఎసిడిటీ, అజీర్తి, కడుపు ఉబ్బరం, మలబద్ధకం వంటి సమస్యలతో బాధపడుతున్నారు. ఇలాంటి వారు నాన్-వెజ్ తినకూడదు. నాన్ వెజ్ తినడం వల్ల జీర్ణక్రియ నెమ్మదిగా జరుగుతుంది. దీంతో, గ్యాస్, ఉబ్బరం, మలబద్ధకం వంటి సమస్యలు తీవ్రమవుతాయి. ఎందుకంటే నాన్ వెజ్‌లో అధిక మొత్తంలో సోడియం ఉంటుంది. ఇది జీర్ణక్రియను నెమ్మదించేలా చేస్తుంది.అలెర్జీ ఉన్నవారు నాన్-వెజ్ తినకూడదు. ఎందుకంటే ఇందులో అలెర్జీని కలిగించే ప్రోటీన్లు ఉండవచ్చు. అంతేకాకుండా, నాన్-వెజ్‌లో అధిక మొత్తంలో హిస్టామిన్ ఉంటుంది. ఇది అలెర్జీ లక్షణాలను తీవ్రతరం చేస్తుంది. నాన్-వెజ్ తినడం వల్ల మీ ఆరోగ్యంపై చాలా ప్రభావం పడుతుంది. చాలా సార్లు చర్మ అలెర్జీలు పెరిగే అవకాశం ఉంది.మధుమేహ రోగులు నాన్-వెజ్ ఎక్కువ తినకపోవడమే మేలు. ఎందుకంటే ఇందులో అధిక మొత్తంలో కొవ్వు, కొలెస్ట్రాల్ ఉంటాయి. ఇది రక్తంలో చక్కెర స్థాయిని పెంచుతుంది. అంతేకాకుండా నాన్-వెజ్‌లో అధిక మొత్తంలో సోడియం ఉంటుంది, ఇది రక్తపోటును పెంచుతుంది. నాన్-వెజ్ తిన్న తర్వాత, డయాబెటిక్ రోగుల చక్కెర స్థాయి చాలా వేగంగా పెరుగుతుంది.
ఇది కొన్నిసార్లు చాలా ప్రాణాంతకం కావచ్చు.

# నోటికి వచ్చిన వరి చేను ఎండి పాయె

**నష్టపోయిన రైతుకు ఎకరానికి 50వేల నష్టపరిహారం చెల్లించాలి**
**ప్రభుత్వానికి సిపిఎం డిమాండ్**



**మన ప్రజా ప్రతినిధి కొండపాక మండల్ :**మార్చి నెలలోనే ఎండలు అధికం అవడంతో భూగర్భ జలాలు అడుగంటిపోయి బోరు బావుల్లో నీరు తగ్గి పొలాలు ఎండిపోతున్నాయని, ఆరుకాలం కష్టపడి సేద్యం చేస్తూ పంటలు పండితే బతుకులు మారుతాయని ఆశతో అప్పుచేసి మరి వరి నాట్లు వేసిన రైతులకు అడియాసే మిగులుతుంది. దానికి తోడు సరైన కరెంటు అందించడం లేదు ఈ ప్రభుత్వమని మండిపడ్డారు సిపిఎం నాయకులు. సోమవారం రోజు సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో మండల పరిధిలోని వెలికట్ట,విశ్వనాథ్ పల్లి, అంకిరెడ్డిపల్లి తదితర గ్రామాలలో ఎండిపోతున్న పంట పొలాలను పరిశీలించారు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అమ్ముల బాల నర్సయ్య. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మల్లన్న సాగర్ డ్యాం తలాపుకు ఉన్న కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, స్థానిక నాయకులకు, ఇరిగేషన్ అధికారులకు ముందు చూపు లేకపోవడం వల్ల ఈ దుస్థితి నెలకొంది అన్నారు. మల్లన్న సాగర్ కు అత్యంత సమీపంలో ఉన్న కొండపాక మండలంలో వరి పంటలు ఎండిపోతు న్నాయని, ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు, ఇరిగేషన్ అధికారులు కళ్ళు తెరిచి తపస్ పల్లి డి ఫోర్ కెనాల్ ద్వారా నీటిని మల్లించి చెరువులు నింపితే రైతులకు కొంత మేరకైనా లాభం చేకూరుతుంది అన్నారు . కొండపాక మండలాన్ని వెంటనే కరువు మండలంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఎకరా సాగుకు దాదాపు 30 నుండి 40 వేల రూపాయల పెట్టుబడులు అయ్యాయని, నోటికి వచ్చిన వరి చేను ఎండిపోయి నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరానికి 50 వేల నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రైతు సంఘం జిల్లా నాయకులు మాడోజు కనకాచారి, నాయకులు బర్మ యాదయ్య, కనకయ్య సిఐటియు మండల నాయకులు బర్మ కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆశా వర్కర్లకు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలి

**తాసిల్దార్ కార్యాలయం ధర్నా అనంతరం తాసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు**

**మనప్రజాప్రతినిధి/ మక్తల్ మార్చ్ 17:**ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మక్తల్ తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా తాసిల్దార్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ ధర్నాను ఉద్దేశించి సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి గోవింద్ రాజ్ మాట్లాడుతూ ఆశా వర్కర్లు గ్రామీణ ప్రాంతాల్లో గర్భిణులకు బాలింతలకు పిల్లలకు అనేక సేవలందిస్తూ ప్రజల ఆరోగ్యాలను కాపాడుటలో కీలక పాత్ర పోషిస్తున్న ఆశ వర్కర్లకు కనీస వేతనాలు అమలు చేయకుండా కాలయాపన చేస్తున్న ఆశావర్కులతో ఎట్టి చాకిరీ చేయించుకుం టున్నది. ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం ఐఎఎస్ ఆఫీసర్ ఆధ్వర్యంలో కమిటీ వేస్తామని వేసిన ఆశల సమస్యలు పరిశీలించి ప్రభుత్వానికి తగిన ప్రతిపాదనలు పంపే విధంగా చర్యలు తీసుకుంటామని ఆనాడు హామీ ఇచ్చింది.కాంగ్రెస్ అధికారంలోకి రాకముందు మేం అధికారంలోకొస్తే ఆశల సమస్యలు పరిష్కరించి ఫిక్స్ వేతనం 18 వేల రూపాయలు చెల్లిస్తామని హామీ ఇచ్చారు ఈరోజు హామీగానే మిగిలిపోయింది.ఈ అసెంబ్లీ సమావేశంలోనే ఆశలకు కనీస వేతనాలు పెంచాలని ఫిక్స్ వేతనం 18000 ఇవ్వాలని డిమాండ్ చేస్తూ, ఆశలకు హెల్త్ ఇన్సూరెన్స్ 50 లక్షలు కల్పించాలి, రిటైర్మెంట్ బెనిఫిట్‌రూ 5 లక్షలు చెల్లించాలి. ఇస్తున్న పరిదోషకాల్లో సగం పెన్షన్ నిర్ణయించాలి. కర్ని పి హెచ్ సి పరిధిలో ఆశల లెప్రసి 2022 నుండి 2025 పెండింగ్ బిల్లులు చెల్లించాలి.తదితర డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తాసిల్దార్ కు అందజేశారు ఈ కార్యక్రమంలో పి హెచ్ సి నాయకురాలు గోవిందమ్మ,అమీనా బేగం,యశోద,ఇందిరా, అనిత, పార్వతమ్మ, వెంకట్ లక్ష్మి, వెంకటమ్మ, సుజాత, పద్మ, లక్ష్మి, రసీదా బేగం 80 మంది ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు

# మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు

**రాయికోడ్ మండల కేంద్రంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసిన వరం వైస్ చైర్మన్**
**ఇఫ్తార్ విందులో మజీద్ సదర్ మక్సూద్ కు పండ్లు తినిపిస్తున్న తుకారం**



**మనప్రజాప్రతినిధి//రాయికోడ్:**సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల కేంద్రంలో పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత, మత సామరస్యానికి ప్రతీక అని మాజీ వరం వైస్ చైర్మన్ తుకారం, బీఆర్ ఎస్ మండల అధ్యక్షుడు చేవెళ్ల విఠల్ అన్నారు. మండల కేంద్రంలోని మజీద్ వద్ద మాజీ వరం వైస్ చైర్మన్ బలమ్మోళ్ల తుకారం ఆధ్వర్యంలో రంజాన్ పవిత్ర మాసాన్ని పురస్కరించుకుని ఉపవాస దీక్ష చేస్తున్న ముస్లింల కోసం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సామూహిక నమాజ్ అనంతరం ఉపవాస దీక్ష చేపట్టిన మజీద్ సదర్ మాక్సూద్ కు కాలనీ వాసులు ఫలహారాలు తినిపించి ఉప వాస దీక్ష విడిపించారు. సర్వమత సారం ఒక్కటేనని,మనుషులంతా సోదర భావంతో ఉండాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు చేవెళ్ల విఠల్, మాజీ వరం వైస్ చైర్మన్ తుకారం బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు మల్లేశం, నడిమిదొడ్డి రాజు,సందీప్ స్వామి, మోట్లకుంట సంగమేశ్వర్, గంగాన్గరి భిక్షపతి, పెద్దగొల్ల మల్లన్న, ఆరిఫ్, ఫసియుద్దీన్, రవి, మైనార్టీ మతపెద్దలు, యువకులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించిన చెరుకు శ్రీనివాస్ రెడ్డి





**మనప్రజాప్రతినిధి//అక్బర్ పేట భూంపల్లి:**అక్బర్ పేట భూంపల్లి మండలంలోని భూంపల్లి గ్రామంలో 20 లక్షల రూపాయల సిసి రోడ్డు మరియు 2 లక్షల రూపాయల బోరు మోటర్ ప్రారంభం చేసిన దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీనివాస్ రెడ్డి గారు.ఈ సందర్భంగా చెరుకు శ్రీనివాస్‌రెడ్డి గారు మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన అక్బర్ పేట భూంపల్లి మండల అభివృద్ధికి తన సహాయ సహకారాలు అందించి మండలాన్ని అని రంగాలలో అభివృద్ధి పరుస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్, తాజా మాజీ ఎంపీటీసీ అబ్బుల ఉమారాణి బాలా గౌడ్, దుబ్బాక మండల అధ్యక్షులు కొంగరి రవి, జిల్లా కార్యదర్శి ఏలూరి కమలాకర్, జిల్లా నాయకులు చెరుకు అమర్ రెడ్డి, సోలిపేట ప్రసాద్ రెడ్డి, కూడావెల్లి చైర్మన్ ఊశయ్య గారి రాజిరెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎల్లన్న గారి మహి సురేందర్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు కూతురి సుమలత, మండల యూత్ అధ్యక్షుడు అబ్బుల లోకేష్ గౌడ్, ఫిషర్మెన్ మండల అధ్యక్షుడు అన్నబోయిన చంద్రశేఖర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భూంపల్లి భీమ్ రావు, పుల్లని ఎల్లయ్య, దామోదర్ గౌడ్, బాల్తే వెంకటేశం, భూపతి రెడ్డి,ఐరేని సాయి గౌడ్, కూతురి చందు, తిప్పన బోయిన స్వామి, పోతార ముత్యాలు, కటికేరాజు,తజ తదితరులు పాల్గొన్నారు

# ఇంకెన్నాళ్లు హెన్నా, కెమికల్ డై వేస్తారు, కొన్ని డ్రింక్స్ తాగితే తెల్ల జుట్టు నల్లగా మారుతుంది, ఎలా చేసుకోవాలంటే

దుమ్ము, కాలుష్యం కారణంగా మన జుట్టు పొడిగా, నిర్జీవంగా మారుతుంది. అంతేకాకుండా.. తెల్ల జుట్టు, తలపై వెంట్రుకలు రాలిపోవడం వంటి అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఇక, తెల్ల జుట్టు గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఒత్తిడి, కాలుష్యం, సరైన ఆహారం తీసుకోకపోవడం, జన్యుపరమైన కారణాల వల్ల జుట్టు తెల్లబడటం జరుగుతుంది. సాధారణంగా తెల్ల జుట్టు వృద్ధాప్యానికి సంకేతం. కానీ, చాలా మంది చిన్న వయసులోనే ఈ సమస్యతో బాధపడుతున్నారు. ఇక, తెల్ల జుట్టు వచ్చిందన్న బాధ చాలా మందిలో ఉంటుంది. పక్కవారు ఏమనుకుంటున్నారో అన్న వేధన ఉంటుంది.ఇక తెల్ల జుట్టును నల్లగా మార్చడానికి హెన్నా, వివిధ రకాల షాంపూలు, ఖరీదైన డైలు వాడుతున్నారు. వెంట్రుకలు నల్లబడటానికి హెన్నా వాడకం శాశ్వత పరిష్కారం కానప్పటికీ, జుట్టు యొక్క తెల్లదనాన్ని కొంతకాలం దాస్తుంది. అయితే జుట్టు కుదుళ్లను పోషించడానికి, మెలనిన్ ఉత్పత్తిని పెంచడానికి, సహజ నల్ల రంగు మళ్లీ తీసుకురావడానికి కొన్ని సహజ డ్రింక్స్ ప్రభావవంతంగా పనిచేస్తాయని డాక్టర్ స్మృతి పోషకాహార నిపుణులు, హెూలిస్టిక్ హీలర్ తెలిపారు. ఆ డ్రింక్స్ ఏంటి, వాటి తయారీ విధానమేంటో ఇక్కడ తెలుసుకుందాం.

**ఆమ్లా డ్రింక్ (ఉసిరి, కొబ్బరి నీరు)**
ఉసిరిలో ఎన్నో పోషకాలు ఉన్నాయి. ఇవి జుట్టుకు తగిన పోషణనిస్తాయి. ఉసిరి మెలనిన్ ఉత్పతిని పెంచుతుంది. ఇందులో విటమిన్ సి, ఎలాజిక్ ఆమ్లం ఉంటుంది. వీటి కారణంగా తెల్ల జుట్టు నల్లబడుతుంది. ఇక, కొబ్బరి నీరు జుట్టు కుదుళ్లకు హైడ్రేషన్ అందిస్తుంది.
కావాల్సిన పదార్థాలు
ఉసిరి రసం
కొబ్బరి నీరు - ఒక గ్లాస్ తేనె - ఒక టీ స్పూన్
తయారీ విధానం
విత్తనాలు లేకుండా కొన్ని ఉసిరికాయలతో రసం తీసుకోండి. ఆ తర్వాత కొబ్బరి నీళ్లలో ఉసిరి రసాన్ని బాగా కలపండి. ఇలా డైరెక్టుగానే తాగవచ్చు. రుచి కోసం ఒక టీ స్పూన్ తేనె కూడా కలుపుకోవచ్చు. ఈ మిశ్రమాన్ని బాగా కలిపి ప్రతి ఉదయం ఖాళీ కడుపుతో తాగాలి.

**నువ్వులు, బాదం పాలు, ఖర్జూర స్మూతీ**
నువ్వులు కాల్షియంకు గొప్ప వనరు. అంతేకాకుండా నువ్వులు కొన్ని గొప్ప మెలనిన్-పెంచే లక్షణాలను కూడా కలిగి ఉంటాయి. బాదం అవసరమైన కొవ్వు ఆమ్లాలు, విటమిన్ E ని అందిస్తుంది. ఇది జుట్టు కుదుళ్లను పోషిస్తుంది. జుట్టు పెరుగుదలలో బాదం కీలక పాత్ర పోషిస్తుంది. ఖర్జూరంలో విటమిన్ B5 పుష్కలంగా ఉంటుంది. ఇది జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తుంది. అంతేకాకుండా తెల్ల జుట్టు సమస్యను నివారిస్తుంది.కావాల్సిన పదార్థాలు
1 టేబుల్ స్పూన్ నల్ల నువ్వులు
1 గ్లాసు వెచ్చని బాదం పాలు
విత్తనాలు లేకుండా 2-3 ఖర్జూరం
తయారీ విధానం
నల్ల నువ్వులు, ఖర్జూరం రాత్రిపూట నానబెట్టండి. ఉదయాన్నే గోరు వెచ్చని బాదం పాలు తీసుకోండి. బాదం పాలలో నువ్వులు, ఖర్జూరం కలిపి స్మూతీలా చేసుకుని తాగండి. ప్రతి రోజూ ఉదయాన్నే ఈ డ్రింక్ తాగితే మంచి ఫలితాలుంటాయి.

**కరివేపాకు, దానిమ్మ, మందారం డ్రింక్**
కరివేపాకులలో బీటా-కెరాటిన్ పుష్కలంగా ఉంటుంది. ఇది జుట్టు వర్ణద్రవ్యం, మెలనిన్‌ను పునరుద్ధరిస్తుంది. జుట్టు తెల్లబడకుండా నిరోధిస్తుంది. దానిమ్మలో ప్యూనిసిక్ ఆమ్లం ఉంటుంది. ఇది రక్త ప్రసరణ, మెలనిన్ ఏర్పడటాన్ని ప్రేరేపిస్తుంది. మందార జుట్టు తెల్లబడటాన్ని ఆలస్యం చేస్తుంది.